విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

అందరికీ ఆరోగ్యం జగనన్న ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : అందరికీ ఆరోగ్యాన్ని అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఎంపీడీవో నాసర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఎడవల్లి గ్రామంలో దోర్నాల తాహసీల్దార్ ఏ వేణుగోపాలరావు, ఏవో ప్రసునదేవి, ఎంఈఓ మస్తాన్ నాయక్, మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, ఎంపీపీ భర్త గుమ్మ యల్లేష్, గంటవానిపల్లి సర్పంచ్ భర్త వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పిటిసి భర్త, చంద్రకాంత్ నాయక్‌లు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న, అధికారులు, వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలుపరచాలన్నారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా గ్రామాలలో వైద్యాధికారులు ఇంటింటికి తిరిగి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతల వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్, డాక్టర్ సాయి ప్రశాంతి, కొర్రపోలు వైద్యాధికారి శంకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ఆర్ఐ నాగేశ్వరరావు, అంగన్వాడి సూపర్వైజర్ భార్గవి, వీఆర్వో చెన్నయ్య, ఆరోగ్య మిత్రులు రాంబాబు, వైసీపీ నాయకుడు అలుగుల లక్ష్మయ్య వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దోర్నాల ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఎం నాసర్‌రెడ్డి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల ఇన్‌ఛార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నాసర్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో విజయ సెలవుపై వెళ్లగా ఇన్‌ఛార్జ్ ఎంపీడీవోగా నాసర్‌రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఎంఈఓ, మస్తాన్ నాయక్, ఎంపీడీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, సిబ్బంది ఆయనను శాలువాతో, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాలలో తరగతి గదుల కొరత

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం తాటిచెర్ల మోటు జడ్పీ హెచ్ ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో యూపీ ఎంపీ పాఠశాలగా ఉన్న పాఠశాల జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ అయింది. దీంతో తరగతి గదుల కొరత ఏర్పడింది. విద్యార్థులు రేకుల షెడ్డు కింద చదువుకుంటున్నారు. వర్షం వచ్చినప్పుడు లేదా అధికంగా ఎండ కాసినప్పుడు తీవ్రఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు అంటున్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అదనపు తరగతి గదులు నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కేజీబివి విద్యార్థినీలు

విశాలాంధ్ర-పామూరు : ఈ నెల 4వ తేదీన టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కందుకూరులో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీలకు స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ మొదటి త సంవత్సరమునకు చెందిన కే హేమలత, పదవ తరగతికి చెందిన ఎం మానస, 9వ తరగతి కి చెందిన వై స్రవంతిలు ఎంపికయ్యారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలను, వ్యాయామ ఉపాధ్యాయురాలిని ప్రిన్సిపాల్ టి సజన అభినందించారు.

ఎరువుల యాజమాన్యం ఆమ్ల చికిత్స పై అవగాహన

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఎరువుల యాజమాన్యం మరియు ఆమ్లా చికిత్స పై రైతులకు అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగిందని ఉద్యానవన అధికారి రవి వెంకన్న అన్నారు. మండలంలోని పసుపుగల్లు గ్రామంలో బిందు సేద్యం పరికరాలు, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఎరువులు మరియు యాజమాన్య ఆమ్ల చికిత్సపై గురువారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 90% రాజకీయ పై సన్న చిన్నకారు రైతులకు బిందు సేద్య పరికరాలు అందజేస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ మైక్రో ఇరిగేషన్ అధికారిని అమృత వర్షిని, డిస్టిక్ కో ఆర్డినేటర్ రాంబాబు, కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

కృపా నిలయం ప్రార్థన మందిరం వార్షికోత్సవ వేడుకలు

విశాలంధ్ర-పామూరు : స్థానిక ఇరువూరు రోడ్డులోని కృపా నిలయం ప్రార్థన మందిరం వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైసీపీ మండల అధ్యక్షులు గంగాసాని హుస్సేన్‌రెడ్డి, వైసీపీ యువనేత, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయికిరణలు హాజరయ్యారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ సర్వమత ప్రార్థనల సారాంశం ఒకటేనన్నారు. కార్యక్ర మంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు షేక్ చాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి), సచివాలయ మండల కన్వీనర్ షేక్ ఖాదర్ బాషా, గట్ల భాస్కర్ రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చింతలచెరువు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణరెడ్డి జన్మదిన వేడుకలను అభిమాను లు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం వైసీపీ సీనియర్ నాయకులు వివేక, ఓమీగా విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి గృహంలో కేక్ కట్ చేసి చింతల చెరువు సత్యనారాయణ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అంబటి కొండారెడ్డి, ముడియం అనంతరెడ్డి, అంచూరి సత్యం రెడ్డి, అంకేపల్లి గోపి, మాల్యాద్రి, సిహెచ్ రాజమోహన్‌రెడ్డి, మునగల రామ సుబ్బారెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామాలకు వెళ్లి పేద ప్రజలకు చికిత్స చేయాలి

విశాలాంధ్ర-మర్రిపూడి : సురక్ష ద్వారా ప్రజా ఆరోగ్యానికి పెద్దపీటవేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని జిల్లా ఎంపీపీ సంఘం అధ్యక్షులు వాకా వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అంకేపల్లి గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష పథకంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ పేద ప్రజల ఆరోగ్యమే ప్రామాణికమని, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు మంచి ప్రజాభిమానం ఆదరణ వచ్చిందని అన్నారు.

ఆర్మడ్ రిజర్వు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

జిల్లా ఎస్పీ మల్లికగర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా ఆర్మడ్ రిజర్వు సిబ్బందికి 'మాస్టర్ హెల్త్ చెకప్" చేయించి వారు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తున్న జిల్లా ఎస్పీ పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం, సమాజం బాగుంటుంది పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆర్మడ్ రిజర్వు సిబ్బంది యొక్క ఆరోగ్యం పై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి 40 మందికి "మాస్టర్ హెల్త్ చెకప్" చేయించి వారితో గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హాస్పిటల్‌లో హెల్త్ చెకప్ చేయించుకున్న వారి ఆరోగ్యంపై ఎస్పీ, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి గారు ఆరోగ్యపరమైన సూచనలు, సలహాలు తెలియజేశారు. అదే విధంగా ఎస్పీ వారి యొక్క కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆరోగ్యం గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. పోలీసులు విధి నిర్వహణలో ఎండనక, వాననక, రేయనక పనిచేయాల్సి ఉండటవలనే కాక ఒత్తిడి వలన కూడా అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని, పోలీసులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల కూడా నిర్లక్ష్యం చేస్తారని, కొంతమంది వారి ఆరోగ్య సమస్యల పట్ల సరైన అవగాహన లేక చూపించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ నేపథ్యంలోనే పోలీసులు వారి ఆరోగ్యంపై దృష్టి సారించాలని, స్వల్ప అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత వైద్యుల్ని సంప్రదించి తగిన చికిత్స పొంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎస్పీ గారు సూచించారు. ఆరోగ్యం మహాభాగ్యమని, ఆరోగ్యం సరిగా లేకుంటే ఏ పని సక్రమంగా చేయలేమని, పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం బాగుంటుందని పేర్కొన్నారు. కావున అందరూ ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, అసంతులిత ఆహారం తీసుకోవాలని, జంక్, ప్యాకేజ్డ్, ఆయిల్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని, రోజువారి ఫిజికల్ ఫిట్ నెస్ పై దృష్టి సారించి క్రమ తప్పకుండా వ్యాయామం, వాకింగ్ వంటివి చేయాలని సూచించారు. సిబ్బంది తమ ఆరోగ్యంతోపాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. మనందరం పోలీసు కుటుంబమని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం 'గ్రీవియన్స్ డే' ను నిర్వహిస్తామని, ఎవరికి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే తగు చర్యలు తీసుకొని సత్వరం పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు (అడ్మిన్)కె. నాగేశ్వరరావు, అశోక్ బాబు, బి.మరియాదాసు, యం.సులోచన, ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, హరిబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై ఆకస్మిక దాడి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని పూసలపాడు గ్రామ సమీపంలో బుధవారం అర్ధరాత్రి పేకాట శిబిరంపై ఆకస్మికంగా పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న 14 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 1, 23, 700 లు రూపాయల నగదు, 18 మొబైల్ ఫోన్లు, పది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు కంభం సిఐ రాజేష్ తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిని, ప్రాపర్టీని కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఎస్సై నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి పాదయాత్ర

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : గుండ్లకమ్మ గేట్లకు తక్షణమే మరమ్మతులు చేసి ఆయకట్టు రైతులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేటి నుంచి పాదయాత్ర నిర్వహించనున్నట్లు గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. 6న కొత్తకోట, హనుమాపురం, బి.నిడమానూరు, పోతవరం, ప్రాసంగులపాడు, నాగులుప్పలపాడు వరకు యాత్ర కొనసాగుతుంది. 7న నాగులుప్పలపాడు, ఓబన్నపాలెం, మాచవరం, రాపర్ల, చౌటపాలెం, గ్రామాలకు వెళుతోంది. 8న కరవది, వలేటివారిపాలెం, త్రోవగుంటకు యాత్ర కొనసాగుతుంది. 9న అద్దంకి బస్టాండ్, కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పేదవాడు అనారోగ్యంతో ఇబ్బందులు పడకూడదు

ఏపీ ఆరోగ్యశ్రీప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్‌బాబు

సిబ్బందితో మాట్లాడుతున్న అశోక్‌బాబు

విశాలాంధ్ర-ఒంగోలు : ఆర్థిక ఇబ్బందులతో ఏ ఒక్క పేదవాడు ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని రూపొందించారని ఆరోగ్యశ్రీ రాష్ట్ర ప్రత్యేకాధికారి యాదాల అశోక్‌బాబు అన్నారు. ఒంగోలు వెంగముక్కలపాలెం అర్బన్ హెల్త్ సెంటర్ జగనన్న ఆరోగ్యసురక్ష మెడికల్ క్యాంపును ఏపీ ఆరోగ్య శ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్ బాబు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా అశోక్‌బాబు ఆర్థోపెటిక్ హార్ట్ ప్రాబ్లం డయాలసిస్ జనరల్ మెడిసిన్ డాక్టర్లతో మాట్లాడి మెడికల్ క్యాంపుకు వచ్చిన పేషెంట్లకు అవసరమైన వైద్యాన్ని అందించాలని క్యాంపులో పాల్గొన్న డాక్టర్లకు తెలియజేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇంటి వద్ద వైద్యం అందించేలా జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరూ ఉచిత వైద్యం పొందాలని తెలియజేశారు. ఈ మెడికల్ క్యాంపులో ఏడు రకాల టెస్టులు172 రకాల మందులతో పాటు ఉచిత వైద్యం అందజేస్తున్నారని, ఇవన్నీ ప్రైవేట్ హాస్పటల్లో చేయించుకోవాలంటే సుమారు రూ.2 వేలు పైన అవుతాయని ఒక కుటుంబంలో నలుగురు ఉంటే దాదాపు 8 వేల రూపాయలు అయ్యే ఖర్చులను సీఎం జగన్మోహన్ రెడ్డి ఇంటి వద్ద ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తూ స్టాండర్డ్ కలిగిన మందులను కూడా అందజేయడం దేశ చరిత్రలో వైద్య రంగంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పేదవాడి ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు.45 రోజుల పాటు సాగే ఈ మెడికల్ క్యాంపులో అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు సర్జరీలు కార్పొరేట్ హాస్పిటల్లో చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కంటి సంబంధిత వ్యాధులకు అక్కడికక్కడే పరిష్కారం చూపుతూ వారికి అవసరమైన కళ్ళజోళ్ళు సర్జరీలు కూడా చేసే వీలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు.పేషెంట్లను క్యాంపుకు తీసుకువస్తున్న వికలాంగ వాలంటరీను డాక్టర్ అశోక్ బాబు అభినందించారు. అంగన్వాడీలు ఏర్పాటుచేసిన జగనన్న పౌష్టికాహారం పరిశీలిస్తున్న ఏపీ ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్ బాబు. గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు గతంలో కంటే మెరుగ్గా క్వాలిటీ పౌష్టికాహారం అందిస్తున్నారని అన్నారు.

దళిత ఆదివాసీ ఎజెండాను ప్రాధాన్యతగా చేయాలి

డీబీఆర్సీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్లడి దేవకుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : అన్ని రాజకీయ పార్టీలు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో దళిత ఆదివాసి ప్రజల యొక్క సంక్షేమ అభివృద్ధికి సంబంధించిన విషయాలతో తమ యొక్క మేనిఫెస్టోలలో ఎజెండాగా పొందుపరచుకొని దళిత ఆదివాసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్లడి దేవకుమార్ తెలియజేశారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ ఎం హేమ లత అధ్యక్షతన ఒంగోలులోని ప్రెస్ క్లబ్ నందు దళిత ఆదివాసీ మేనిఫెస్టో-2024 జిల్లా సదస్సు జరిగినది. ఈ సదస్సు లో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 23% కు పైగా జనాభాలు కలిగిన ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన ప్రజలు ఉన్నారు. దళిత గిరిజనులు వివిధ సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో వివక్ష ఎదుర్కొంటున్నారని తెలిపారు. దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు విజయేంద్ర బహుజన్ మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి ఉద్దేశించిన నిధులు పథకాలను దళిత గిరిజనులకు అందేలా గున రాజకీయ పార్టీలు కృషి చేయాలని తెలియజేశారు. డిప్యూటీ కలెక్టర్ ఎం. పేరయ్య మాట్లాడుతూ దళిత బహుజనుల అవసరాలు, అనుకూలమైన మేనిఫెస్టోను రూపొందించాలని పేర్కొన్నారు. దళిత సేన రాష్ట్ర నాయకులు గర్నెపూడి ప్రేమ కుమార్ మాట్లాడుతూ మానవ అభివృద్ధి సూచికలైన విద్య, ఆరోగ్య, జీవనోపాది, గౌరవం సాధించేం దుకు కృషి చేయాలన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కో-ఆర్డి నేటర్ దార్ల కోటేశ్వరరావు, ఒంగోలు, దర్శి, ముండ్లమూరు ఏరియా కోఆర్డినే టర్లు గుత్తి కోటేశ్వరరావు, గోపన బోయిన వెంకట్రావు, గుంటూరు నాగమణి, మాల మహానాడు నాయకులు కే వెంకటేశ్వర్లు, దళిత కళా మండలి నాయకులు సిహెచ్ సంపత్ కుమార్ జిల్లాలోని సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులు హేయం -ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరసన

- సంఘీభావం తెలిపిన కాంగ్రెస్, ప్రజా సంఘాల నేతలు
- నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలోని జర్నలిస్టులపై దాడులు జరగటం హేయమైన చర్యని, మీడియా సంస్థలపై కేంద్ర ప్రభుత్వం దాడులు చేయించటం మానుకోవాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ ప్రకాశం జిల్లా కమిటీ నేతలు. తెలిపారు. ఢిల్లీలో న్యూస్ క్లిక్ సంస్థను మూసివేయటం, జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించటాన్ని వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గురువారం ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేశాయి. జర్నలిస్టులకు మద్దతుగా ప్లకార్డులు ప్రదర్శించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమానికి ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎన్ని బ్రహ్మం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి. నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందని, పత్రికా స్వేచ్ఛకు ప్రభుత్వాలు సంకెళ్ళు వేస్తున్నా యన్నారు. స్వతంత్ర మీడియా సంస్థ న్యూస్ క్లిక్ కార్యాలయంపై దాడి చేయటం, జర్నలిస్టుల ఇళ్ళపై సిబిఐ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహి ంచటం. దుర్మార్గమన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారి నోరు నొక్కటానికి మోడీ ప్రభుత్వం ప్రయత్ని స్తుందని, పోలీసుల ద్వారా వారిని అణచివేయాలని చూస్తుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నాల్గో స్తంభమైన సంస్థలపై మీడియా, జర్నలిస్టులపై దాడులు చేయటాన్ని ఎపిడబ్ల్యుజెఎఫ్‌గా తాము ఖండి స్తున్నామన్నారు. ఇకనైనా న్యూస్ క్లిక్ సంస్థ కార్యాలయాన్ని తెరవాలని, జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసిందని, కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించారని తెలిపారు.

'శ్రీ హర్షిణి'లో రక్తదానం

విశాలాంధ్ర-ఒంగోలు : ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ హర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ విద్యార్థుల ఆధ్వర్యంలో కొత్త కూరగాయల మార్కెట్ ఎదురుగా గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో రక్తదాన శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 32 మంది విద్యార్థులు రక్తదానం చేశారు, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రెడ్ క్రాస్ చైర్మన్ మాంటిసోరి ప్రకాష్ మాట్లాడుతూ యువత విరివిగా రక్తదానం చేసినందువలన ఎంతో మంది ఆపదలలో రక్షించబడతారన్నారు. తదుపరి రక్తదానం చేసిన విద్యార్థులకు మంగళగిరి నరసింహా రావుచే సర్టిఫికెట్ ప్రధానం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రకాశం జిల్లా చైర్మన్ మాంటిసోరి ప్రకాష్, మంగళగిరి నరసింహారావు గారు, శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, మరియు రెడ్ క్రాస్ టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో ఉన్న లేనట్టు నిర్ధారించి పెన్షన్ తొలగించారు

వృద్ధుడి ఆవేదన

విశాలాంధ్ర-పామూరు : గ్రామంలో వున్నప్పటికీ లేనట్టు నిర్ధారించి పెన్షన్ రద్దు చేశారని మండలంలోని మోపాడు గ్రామానికి చెందిన మంచికర్లపాటి తిరుపాలు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీరు నాగయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ ఓం ప్రకాష్‌లను అనునిత్యం కలుస్తూ పెన్షన్ గురించి అడుగుతూనే ఉన్నాను. వేలిముద్రలు పడడం లేదు వచ్చే నెలలో ఇస్తామని చెప్పి మూడు నెలల నుండి పెన్షన్ ఇవ్వకుండా దాటవేస్తున్నారు. ఈ విషయమై గురువారం మండల అభివృద్ధి అధికారిని కలిసి నా పెన్షన్ ఏ కారణం చేత తీసివేశారని విన్నవి ంచాను. దానికి నీవు గ్రామంలో ఉండడం లేదు అని వాలంటీర్ నాగయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ ఓం ప్రకాష్‌లు లిఖితపూర్వకంగా తెలియజేశారని అందుకు నీ పెన్షన్ తొలగించడమైనది అని సమా ధానం ఇచ్చారు. జూలై, ఆగస్టు నెలలలో కూడా నా పెన్షన్ రాలేదని ఎండిఓకు విన్నవిం చాను. గతంలో కూడా నేను బ్రతికి ఉన్నచనిపోయి నట్లుగా చిత్రీకరించి నా పెన్షన్ తొలగించారు. నేను ఒంగోలు, దర్శి గ్రీవెన్స్‌లో కలెక్టర్‌ని కలిసి అర్జీలు సమర్పించగా స్పందించిన అధికారులు ఇతను చనిపోలేదు బతికే ఉన్నాడు అని నిర్ధారించి పెన్షన్ మంజూరు చేశారు. నా పెన్షన్ మంజూరు చేయని యెడల సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌తో కలిసి కుట్రపూరితంగా నా పెన్షన్ తొలగించారని విన్నవించుకుంటానని తిరుపాలు తెలిపారు.

నరసింహంపై దాడి చేసిన వెంకారెడ్డిని అరెస్టు చేయాలి



విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా సుమారు 25 సంవత్సరాలుగా పని చేస్తున్నటువంటి తగరం నరసింహం తన విధులలో కూరగాయల మార్కెట్ వద్ద చెత్త సేకరణ చేస్తున్న సమయంలో టాక్టర్ రోడ్డు మీద ఉండడంతో ట్రాఫిక్ అంతరాయం కలగడం వలన ట్రాక్టర్ పక్కకు పెట్టి చెత్త వేసుకుంటాను అని కూరగాయల వ్యాపారం చేస్తున్న వెంకారెడ్డికి చెప్పడంతో ఏందిరా ...నన్నే ఆగమంటావా నీకు ఎంత ధైర్యం చెత్త పనిచేసుకునే నా కొడకా అని కులం పేరెత్తి దూషించి నరసింహం పై దాడి చేయడం జరిగింది. దేశవ్యాప్తంగాపారిశుద్ధ్య కార్మికులకు పెద్దపీట వేసి సన్మానాలు చేస్తున్నారు పారిశుద్ధ్య కార్మిక వ్యవస్థలో పనిచేస్తున్న కార్మికుడిపై దాడి చేయడం అంటే మానవత్వం మరిచి కుల అహంకారంతో దాడి చేయడమే అవుతుందనీ నరసింహం పై వెంకారెడ్డి చేసిన దాడిని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తూ వెంకారెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కొండపి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ రేణమాల మాధవ మాదిగ, సింగరాయకొండ మండల అధ్యక్షులు రావినూతల వెంకటేష్ మాదిగ , కో-కన్వీనర్స్ సూరపోగు మోజేష్ మాదిగ, పొనుగోటి ఉదయ్ మాదిగ , ప్రకాష్ మాదిగ, అభిషేక్ మాదిగ, శివ దత్తు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక అక్షరాస్యత సదస్సు



విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మార్కాపురం వారి శాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంక్ నాబార్డ్ సౌజన్యంతో ఆర్థిక మరియు సాంకేతిక అక్షరాస్యత సదస్సును దోర్నాల మండలంలోని రామచంద్ర కోట కటకాటి పల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ సదస్సుకు మార్కాపురం శాఖ బ్యాంక్ చీఫ్ మేనేజర్ టి ప్రసాద్ మరియు బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ఎం దిలీప్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ఖాతాదారులకు బ్యాంక్ అందించే సేవలు వ్యవసాయ రుణాలు బంగారు రుణాలు చేయూత ఖాతాదారుల పొదుపు వలన కలిగే లాభాలను వివరించారు. ఖాతాదారులు వారి వద్ద ఉన్న నగదును ఫిక్స్ డిపాజిట్ ద్వారా బ్యాంకులో దాచుకొని వారి నగదు తగిన భద్రతతో పాటు వడ్డీని కూడా తీసుకోవచ్చునని తెలిపారు. ముఖ్యంగా కళాజాత కళాకారుల ద్వారా ఖాతాదారులకు బ్యాంకు అందించే సేవలను పాటల రూపంలో అందించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ప్రసన్న మరియు పలువురు పాల్గొన్నారు.

గుండ్లకమ్మ ప్రాజెక్టు కోసం అలుపెరగని పోరాటం

పాదయాత్ర నిర్వహిస్తున్న అఖిలపక్ష పార్టీ నాయకులు, రైతు సంఘాల నాయకులు

రైతు సంఘంరాష్ట్ర నాయకులు మాజీ మంత్రి వడ్డే శోభనాద్రి ఈశ్వరరావు

విశాలాంధ్ర-మద్దిపాడు : గుండ్లకమ్మ ప్రాజెక్టు చివరి ఎకరానికి నీరు అందించే వరకు నిరంతరం ఉద్యమం ఉధృతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి వడ్డే శోభనాద్రి ఈశ్వరరావు హెచ్చరించారు. గురువారం గుండ్లకమ్మ రిజర్వాయర్ ఆయకట్టు రైతు సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 5 నుండి తొమ్మిదో తేదీ వరకు తలపెట్టిన పాదయాత్ర సందర్భంగా మద్దిపాడు మండలం మల్లవరం వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో గుండ్ల_కమ్మ ఆయకట్టు రైతు సంఘం సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వడ్డే శోభనాద్రి ఈశ్వరరావు పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమానికి గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘం అధ్యక్షులు నారిపెద్ది వరహాల చౌదరి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వడ్డే శోభనద్దేశ్వరావు మాట్లాడుతూ రైతుల ందరూ ఐక్యంగా పోరాటం చేయాలన్నారు.ప్రతి రైతు పోరాటంలో పాల్గొన్నప్పుడే పోరాటానికి మంచి బలం చేకూరుతుందన్నారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు రావుల వెంకయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టులపై నిర్వహణ గాలికి వదిలేస్తున్నారన్నారు రైతు సంఘం పోరాటం వల్లే రాష్ట్ర ప్రభుత్వం కదలకు వచ్చిందన్నారు. రైతులను పాదయాత్రకు అనుహే స్పందన వచ్చిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుత రాష్ట్ర ప్రభుత్వం గుండ్లకమ్మ ప్రాజెక్టుపై నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తుందని గేటు పెట్టలేని పాలకులు పరిపాలించే అర్హత లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని, గుండ్లకమ్మ రైతు లు సాగునీరుపై ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కొరకు నిరంతరం పోరాటాలు చేస్తామని తెలిపారు.ప్రభుత్వం గుండ్ల కమ్మ ఆయకట్టు రైతు సంఘం పోరాట ఫలితమే 9 కోట్లు నిధులు ప్రతిపాదించి నట్లు తెలిపారు.రైతు సంఘాలు పోరాటాలతోనే సమస్యల పరిష్కారమవుతున్నాయని తెలిపారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు 80 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంతో ఏర్పాటు చేశారని కానీ ఆచరణ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య దూరంతో వ్యవహరిస్తుందన్నారు. స్థానిక శాసన సభ్యులు టీజేఆర్ సుధాకర్ బాబు హంగామా చేయడమే తప్ప ప్రాజెక్టును పట్టించుకున్న దాఖలా లేవని విమర్శించారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామ కృష్ణ బస్సు యాత్రలో గుండ్లకమ్మ ప్రాజెక్టును సందర్శించి ప్రభుత్వ జాప్యం ఎండగట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి గుండ్లకమ్మ రిజర్వాయర్ చివరి ఆయకట్టు రైతులకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.జిల్లాలో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి నిర్వాసితులకు నిధులు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ ఎడమ కుడి కాలువలు జంగిల్ తో నిండిపోయి కాలువలు అధ్వాసంగా తయారయ్యాయని వాటిపై అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల వాగ్దానాలు నేటికీ అమలు కాలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో పోకూరి వెంకటేశ్వర్లు సిహెచ్ వాసు నారిపెద్ది వరహాల చౌదరి పోలినేని సుబ్బయ్య నాగండ్ల వెంకటేశ్వర్లు ఉప్పుటూరి ప్రకాష్ రావు పివి చౌదరి పావులూరు అంజయ్య చుండూరి నాగేశ్వరరావు గోవింద రాజులు మండవ శ్రీరామ్ మూర్తి కాకర్ల విజయ కుమార్ మారెళ్ళ శేష తలుపు సాయి వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు తదిత రైతులు పాల్గొన్నారు.

దొరికిన బ్యాగ్ పోలీసులకు అప్పగింత

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఒంగోలుకు చెందిన కట్టా సుబ్బయ్య (26 సం) అనే వ్యక్తి ఏపి 27 జెఎక్స్ 2758 నెంబర్ గల ఆటోను నడుపుతూ ఉండగా 3వ తేది రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఒంగోలులోని సోనో విజన్ షో రూమ్ వద్దకు వచ్చేసరికి షో రూమ్ ఎదురుగా రోడ్డు మీద తనకు ఒక బ్యాగ్ కనపడగ ఆ బ్యాగ్‌ను ఒంగోలు 1వ పట్టణ పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి పోలీసు వారికి అప్పజెప్పగా, అంతట పోలీసు వారు ఆ బ్యాగ్ ను ఓపెన్ చేసి చూడగా అందులో సుమారు 21 సవర్ల బంగారు ఆభరణాలు (వాటి విలువ సుమారు రూ. 8,50,000) ఉన్నట్లు గుర్తించి, ఆ బ్యాగ్ ఎవరిదని విచారించి సదరు బ్యాగ్ ఒంగోలు మండలం, కరవది గ్రామమునకు చెందిన పొట్టేళ్ళ భాస్కరరావు అనే వ్యక్తిదని నిర్ధారించి, వారిని పిలిపించి అడగగా అతను హైదరబాద్ లో ఉన్న వారి కూతురి దగ్గరకు వెళుటకు ఒంగోలు వచ్చి బస్ ఎక్కు క్రమంలో బ్యాగ్ మరచిపోయినట్లు తెలిపారు. అనంతరం ఆ బ్యాగ్‌ను, బంగారు ఆభరణాలను గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ గారు భాదితులకు అందజేశారు. తక్కువ సమయంలో తమ వివరాలు కనిపెట్టి బంగారమున్న బ్యాగును తమకు తిరిగి అప్పగించి తమలో తిరిగి ఆనందాన్ని నింపినందుకు ఆ వ్యక్తి మరియు వారి కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీ గారికి మరియు పోలీస్ సిబ్బందికి, ఆటో డ్రైవరుకు కృతజ్ఞతలు తెలియజేశారు. భాదితుల పూర్తి వివరాలు కనిపెట్టి తిరిగి వారికి బ్యాగును అప్పజెప్పిన ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, ఒంగోలు టూ టౌన్ సీఐ జగదీష్, ఒంగోలు వన్ టౌన్ ఎస్సై సంపత్ కుమార్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

23వ రోజు కొనసాగిన టీడీపీ రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఒంగోలు నగరంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సామూహిక రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. 23వ రోజు దీక్షలో పాల్గొన్నవారు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, ద్వారాబాకుల శ్రీనివాసులరెడ్డి, జంపాణి రామచంద్ర గౌడ్, నాలం నరసమ్మ, కత్తి పద్మ, బలగాని వెంకటేశ్వర్లు, గ్యానం సుబ్బారావు, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, షైక్ హాజీమునిషా, షైక్ కపిల బాషా, బొల్లినేని వాసు, టీ రవితేజ, అంబూరి శ్రీను,కొత్తపట్నం మండల, ఒంగోలు నగర టీడీపీ నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాపై అవగాహన ఉండాలి

ఓటర్ వెరిఫికేషన్ పై సమీక్షలో ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : ఓటర్ లిస్టులో ప్రతి ఓటర్ గురుంచి అవగాహన కలిగి ఉండాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. గురువారం మరావతి గ్రౌండ్స్‌లో గురువారం ఓటర్ వెరిఫికేషన్ పై మునిసిపాలిటీ పరిధిలోని యూనిట్, బూత్, క్లస్టర్ ఇన్చార్జ్ లతో సమీక్షించారు. బూత్ పరిధిలో కొత్తగా యాడ్ అయిన ఓట్లను పరిశీలించు కోవాలన్నారు. తీసేసిన ఓట్లు వివరాలను ఎప్పటికప్పుడు బూతు స్థాయి అధికారుల ద్వారా తెలుసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫేక్ ఓట్లు ఏవైనా ఉంటే గుర్తించాలని కోరారు. ఈ సమీక్షలో టౌన్ అధ్యక్షుడు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, బుల్లా బాలబాబు, గుడిపాటి ఖాదర్, రీటా ఫయాజ్, కాసుల శ్రీరాములు యాదవ్, ముకుంద, రెహ్మాన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కో-ఆప్షన్ సభ్యులు మస్తాన్ వలికి మాతృవియోగం

విశాలాంధ్ర-గిద్దలూరు : నగర పంచాయతీ కో-ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి తల్లి షేక్ రబి యాభి(70) గురువారం వేకువ జామున అనారోగ్య కార ణంగా స్వర్గస్తులయ్యారు. ఆమె మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు,బంధుమిత్రులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

వెలిగండ్ల తాహసీల్దారుగా వాసు

విశాలాంధ్ర-వెలిగండ్ల : వెలిగండ్ల నూతన తాసి ల్దారుగా సంగుబోట్ల వాసు బాధ్యతలు చేపట్టారు. ఈయన గుంటూరు జిల్లా పొన్నూరులో డీటీగా పని చేస్తూ ప్రమోషన్‌లో భాగంగా వెలిగండ్ల తాసిల్దారుగా గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో వాసు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న రెవిన్యూ సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని ప్రజలు తమ సమస్యలను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.

ఆఫ్టర్ సేల్స్ సర్వీస్

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని అల్లినగరం గ్రామ పరిధిలో గురువారం రోజున ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఆఫ్టర్ సేల్స్ సర్వీస్ కార్య క్రమం నిర్వహించబడింది. ఇందులో బిందు సేద్య పరికరాల వినియోగం గురించి, బిందు సేద్యం ద్వారా నీరు, ఎరువుల యాజ మాన్యం మరియు ఆమ్ల చికిత్స ద్వారా బిందు సేద్య పరికరాలను శుభ్రం చేసుకుని వినియో గాలను పెంచడం గురించి రైతులకు అవగాహన కల్పిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ పి.విష్ణు ప్రియ, ఎంఐఏఓ ఎన్. మోహన కృష్ణ, భూమి కంపెనీ డిసిఓ గురవయ్య, కంపెనీ సిబ్బంది మరియు రైతు సోదరులు పాల్గొన్నారు. ప్రభుత్వం ద్వారా 90% సబ్సిడీ కింద చిన్న మరియు సన్నకారు రైతులకు అందిస్తున్న ఈ బిందు సేద్య పరికరాలను రైతులు వినియోగించుకోవాలని హార్టికల్చర్ ఆఫీసర్ తెలిపారు.

మాకినేని కుటుంబాన్ని పరామర్శ

మాకినేని మాలకొండ రాయుడు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణానికి చెందిన ప్రముఖులు మాకినేని మాలకొండ రాయుడు ఇటీవల అనారోగ్యంతో కన్ను మూశారు. గురువారం మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మాకినేని మాలకొండ రాయుడు గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాలకొండ రాయుడు కుమారులు మాకినేని నరసింహారావు, సాయిరాం ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పనిచేస్తున్నారు. మరో కుమారుడు మాకినేని సురేంద్రబాబు ప్రైవేటు విద్యా సంస్థల్లో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. అలాగే కనిగిరి పట్టణానికి చెందిన షేక్ సంధాని తండ్రి మహబూబ్ బాషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్, మస్తాన్ వలి, ఈ రాఘవరెడ్డి, డి అంజిరెడ్డి, పోలిచర్ల రషీద్, చిల్లా సాయి, కృష్ణకాంత్, మార్తాల రాంబాబురెడ్డి, ఖాదర్ భాష, నాగూర్ వలి,పుల్లయ్యలు ఉన్నారు.

నిరాహార దీక్షను భగ్నం చేసిన పోలీసులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ చదలవాడలో మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. గురువారం తెల్లవారుజామున స్థానిక ఎస్సై ఉయ్యాల హరిబాబు సంతనూతలపాడు ఎస్సై ఆంజనేయులు మద్దిపాడు ఎస్సై శ్రీకాంత్‌తో పాటు పోలీస్ సిబ్బంది దీక్షా శిబిరం వద్దకు చేరుకొని వీరయ్య చౌదరిని బలవంతంగా 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. దీక్షా శిబిరం వద్ద తెలుగుదేశం కార్యకర్తలు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా చంద్రబాబుకు మద్దతుగా కార్యకర్తలు సైకో జగన్ పోవాలి సైకిల్ రావాలంటూ నినాదాలు చేసి వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీక్ష చేపట్టిన వీరయ్య చౌదరి నిరసించడంతో ఆయన సన్నిహితులు మెరుగైన వైద్యం కోసం కిమ్స్ వైద్యశాలకు తరలించారు.

ముత్తుములను కలిసిన బీసీ సోదరులు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డిని పట్టణంలోని 3వ వార్డు శ్రీరామ్ నగర్ కు చెందిన బీసీ సోదరులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలుస్తామని గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కొంగలవీడు సర్పంచ్ పందనబోయిన భూపాల్ యాదవ్, మద్దికట్ల ఈశ్వరయ్య,దేవరాజుగట్టు కార్తీక్, పోతుగంటి మౌలాలి,లక్ష్మయ్య, వేములపాటి చెన్నయ్య,సిరిగిరి వెంకటయ్య,పగడాల కార్తీక్, పసుపుల హుస్సేనయ్య, చింతలపూడి చెన్నకేశవులు, నన్నెబోయిన వెంకటేశ్వర్లు,మేకల పాపయ్య,మూల వెంకట రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భైరవేశ్వర స్వామి దేవస్థానం-భైరవకోన

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన భైరవకోనను మండలంలోని అయ్యవారిపల్లి సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి మరియు నాయకులు శ్రీ భైరవేశ్వర స్వామిని, త్రిముఖ దుర్గాదేవి అమ్మవారిని, నగరేశ్వర స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి ఆలయ ఈవో నర్రా నారాయణరెడ్డి సూచనల ప్రకారం అర్చకులు వారికి అభిషేక పూజలు, కుంకుమార్చన పూజలు చేసి దేవస్థానం శేష వస్త్రాలతో సత్కరించే తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్‌రెడ్డి, గూడపు రెడ్డి రమణారెడ్డి, పెద్దిరెడ్డి రామిరెడ్డి, ముత్యాల రమణారెడ్డి, అర్చక బృందం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాడ వాడల జగనన్న సురక్ష కేంద్రం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని ముప్పళ్లపాడు గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్ నందు గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ గాయం సావిత్రి పాల్గొని వైద్యులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు మేలైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు తగిన సూచనలు చేశారు. అనంతరం ఆమె కూడా వైద్య పరీక్షలు చేయించుకొని ఆమె చేతుల మీదుగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, తహసీల్దార్ ఎస్ హరిబాబు, ఎంపీడీవో జీ.వీ.కృష్ణారావు, వైద్య సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వెలిగండ్ల : జగనన్న అంటేనే ఈ రాష్ట్ర ప్రజలకు సురక్షని అదే మనందరి ఆరోగ్య రక్ష అవుతుందని జిల్లా జడ్పీటీసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మరపగుంట్ల నాగిరెడ్డిపల్లి గ్రామాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనేకమంది డాక్టర్లు మీ వద్దకే వచ్చి మీ ఆరోగ్యానికి భద్రత కల్పిస్తారని అంతేకాకుండా మీకు ఎటువంటి జబ్బులు ఉన్న వాటికి మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మరగుంట్ల సర్పంచ్, నాగిరెడ్డిపల్లి సర్పంచ్, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, శేఖర్ రెడ్డి, డాక్టర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామంలో గురువారం ఎంపీపీ కామూరి అమూల్య జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. గతంలో ఇంటి వద్ద వైద్య పరీక్షలు చేసి టోకెన్లు ఇచ్చిన వారికి ఈరోజు తాటిచెర్ల గ్రామ సచివాలయం వద్ద వైద్య పరీక్షలు చేయడంతో పాటు అవసరం ఉన్నవారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసయ్య,వైసీపీ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు మం డలం లోని శంకరాపురం గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంలో ప్రోటోకాల్ వివాదంపై వైసీపీలో రెండు వర్గాల మధ్య వివాదం జరిగింది. వివరాల్లోకి వెళితే శంకరాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అధికారులు ఏర్పాటు చేశారు. కార్యక్రమం ప్రారంభానికి వైసీపీలోని స్థానిక ప్రజాప్రతి నిధులతోపాటు జేసిఎస్ మండల కన్వీనర్ మేడికొండ జయంతిని కూడా ఆహ్వానించారు. అయితే కార్యక్రమం ఏర్పాటుకు ముందు సమావేశంలో ప్రజలను ద్దేశించి ప్రసంగించేందుకు సభా వేదికను ఏర్పాటు చేశారు. ఈ సభా వేదిక పైకి ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జడ్పీటిసి తాతపూడి మోజేష్ రత్నం రాజు, గ్రామ సర్పంచి కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి, జె సి ఎస్ మండల కన్వీనర్ మేడికొండ జయంతిని పిలిచేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ వర్గానికి చెందిన జేసిఎస్ మండల కన్వీనర్ మేడికొండ జయంతిని ప్రోటోకాల్ ప్రకారం ఎలా పిలుస్తారంటూ దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వర్గానికి చెందిన మేదరమెట్ల కోదండరామయ్య ప్రశ్నించారు. కార్యక్రమంలో హెల్త్ విజిటర్ కే ఏ రాజు, హెల్త్ సూపర్వైజర్ నాగేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ ఎస్ కే యం యం సుభాని, కే అంజమ్మ, మహిళా సంరక్షణ కార్యదర్శులు టి శారద, జి సంధ్య, పి శ్రీదేవి, ఏఎన్ఎం శారద, సిహెచ్ఓ కోడూరి శశి, జయశ్రీ, ఆశాలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పీసీపల్లి : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ అన్నారు. మండలంలోని పెద్ద అలవలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఆరోగ్య సురక్ష క్యాంపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గడప వద్దకే వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి పిహెచ్సి వైద్యులు ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా వైద్య ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం పెద్ద నల్ల కాల్వలోని సచివాలయంలో గురువారం పెద్దనల్లకాల్వ సర్పంచ్ పాలడుగు.ఓంకారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ,ఇంటి వద్ద వైద్య పరీక్షలు చేసి టోకెన్లు ఇచ్చిన వారికి సచివాలయం వద్ద నిపుణలైన వైద్యులు వైద్య పరీక్షలు చేయడంతో పాటు అవసరం ఉన్నవారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు షేక్. అక్తర్ రసూల్,షేక్.పర్వీన్, పూజిత, నవాజ్, ఎంపీడీవో ఎస్.ప్రసాద్ బాబు, ఈఓపిఆర్డి బి.విజయలక్ష్మి, మండల కో ఆప్షన్ మెంబెర్ సయ్యద్.సలీం, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, సర్పంచులు, ఎం.శ్రీనివాస్, పల్నాటి బోడయ్య, షేక్.రసూల్, మాజి సర్పంచ్ మేదూరి. రాజేశ్వరరావు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన జగనన్న ఆరోగ్యశ్రీ పథకాన్ని సురక్ష పథ కాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కడప లక్ష్మీ అన్నారు. మండ`లంలోని ఎల్లుపల్లె గ్రామంలో ఆమె గురువారం జగనన్న ఆరోగ్యశ్రీ సురక్ష పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఆరోగ్యానికి భరోసా ఇస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రతి ఇంటికి సర్వే చేసి వారి ఆరోగ్యాన్ని ప్రాథమికంగా గుర్తించి సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య నిపుణలతో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెలుపల్లే సర్పంచ్ ఏరువ రాజశేఖర్ రెడ్డి,ఎంపీటీసీ,ఎమ్మార్వో సీతారామయ్య,పీహెచ్సీ డాక్టర్ మానస,వైద్య, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని చిన్నారి కట్ల గ్రామంలోని ఉన్నత పాఠశా లలో గొట్ల గట్టు వైద్యాధి కారి బి పృథ్వీరాజ్ పర్యవేక్ష ణలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబి రాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఒంగోలు రిమ్స్‌కు చెందిన వైద్యులు డాక్టర్ హైందవి గైనకాలజిస్ట్ కార్డియాలజిస్ట్ వెంకట్రావు కొనకనమిట్ల వైద్యాధికారి డాక్టర్ ఎస్పీ బాలయ్యలు 364 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి, ఎంపీటీసీ సభ్యుడు, ఎంఈఓ 2 బరిగ నరసింహారావు పాల్గొన్నారు, సిహెచ్వోలు హెల్త్ సూపర్వైజర్లు పంచాయతీ కార్యదర్శి ఆరోగ్య ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్ర ప్రజల ఆరోగ్య రక్షణ కొరకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకమును ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టడం జరిగిందని వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, యువ నేత పట్టణ ఉపసర్పంచి యాదాల వెంకట సాయి కిరణ్‌లు అన్నారు. గురువారం రెండవ సచివాలయం పరిధిలోని ప్రజలకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు ను సర్పంచ్ అల్లూరి రాగమ్మతో కలిసి హుస్సేన్‌రెడ్డి, వెంకట సాయి కిరణ్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఆవుల సురేష్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు,పట్టణ రెండోవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, వైసీపీ పట్టణ అధ్యక్షులు షేక్ చాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి), సచివాలయ కన్వీనర్ షేక్ ఖాదర్ బాషా, షేక్ నాయబ్ రసూల్, ఎం రసూల్ అంగన్వాడి సూపర్వైజర్ డాక్టర్స్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బేస్తవారిపేట : జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ పార్వతి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం సచివాలయం - 2 పరిధిలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సురక్షలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా 632 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ పృథ్వీరాజు, డాక్టర్ మాబు వలి, డాక్టర్ మేష్ బాబు, డాక్టర్ వికాస్, డాక్టర్ వైష్ణవి, ఆరోగ్య, సచివాలయ, అంగన్వాడీ సిబ్బంది, వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.ది శేష్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం కొత్తపట్నం మండలం అల్లూరు రెండవ పచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన పరిశీలించారు. శిబిరానికి వచ్చిన వారి వివరాల నమోదు, వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రాలు, ఇక్కడ అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న వైద్యులు, తదితర ఏర్పాట్లను ఆయన శీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బిబిరూపొందించిందని అన్నారు. ఇందులో భాగంగా గత నెలలో రెండు వారాల పాటు వాలంటీర్ల సహకారంతో ఏ.ఎన్.ఎం.లు తమ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలపై వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ-క్రాప్ బుకింగ్, ఈ-కె.వై.సి. నమోదుపై ఆరా తీశారు. వర్షాధారంతో తాము వరి సాగు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, ఇతర అధికారులు ఉన్నారు. అనంతరం పాలెంలో కలెక్టర్ పర్యటించారు. ఫిష్ యార్డు పల్లెపాలెంలో ప్రతిపాదించడంపై స్థానికులలో సానుకూలత లేనందున పాదర్తి సమీపంలో అందుబాటులో ఉన్న భూమిని గుర్తించి దీని కోసం ప్రతిపాదనలు రూపొందించి ఫిషింగ్ హార్బర్ ఇంజినీర్లకు పంపించాలన్నారు. ఇక్కడి భూముల లభ్యతపై మ్యాపు ద్వారా వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన వెంట తహశీల్దార్ రమణారావు, ఇతర అధికారులు ఉన్నారు.

మహిళా భద్రత, రక్షణే ధ్యేయంగా ప్రజలకు మెరుగైన సేవలు : జిల్లా ఎస్పీ మలిక గర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : వివిధ జిల్లాలలో విధులు నిర్వహిస్తున్న గ్రామ/వార్డ్ సచివాలయాల మహిళా పోలీసులకు ఇంటర్- డిస్ట్రిక్ట్ స్పౌజ్ కేటగిరీలో గురువారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో కౌన్సెలింగ్ ద్వారా బదిలీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. స్పౌజ్ కేటగిరిల్లో వచ్చిన బదిలీల విన్నతులపై 10 మంది మహిళా పోలీసులలో ఎస్పీ ఒక్కొక్కరితో ముఖాముఖిగా మాట్లాడి, కౌన్సిలింగ్ పక్రియ ముందుగా వివరించి, ప్రకాశం జిల్లాలోని గ్రామ/వార్డ్ సచివాలయాల్లో ఉన్న ఖాళీలను స్క్రీన్ పై చూపిస్తూ వారు కోరుకున్న చోటికి బదిలీ చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు వారితో మాట్లాడుతూ గ్రామ/వార్డ్ సచివాలయాల పరిధిలో మహిళా భద్రతలో కీలక పాత్ర పోషించాలని, బాల్య వివాహాలు, చట్ట వ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం సేకరించడం ప్రముఖ పాత్ర పోషించాలని, దిశ యాప్ వాడకం గురించి, సైబర్ నేరాలు, జాబ్ మోసాలు, పోక్సో చట్టం గురించి మహిళలకు అవగాహన కల్పించాలని, మెరుగైన రీతిలో ప్రజలకు సేవలను అందించడానికి అంకితభావంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, యం. సులో చన, సూపరింటెండెంట్ డి.శైలజ, డిపిఓ సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

8, 9 తేదీల నుంచి జీ తెలుగులో జాబిల్లి కోసం ఆకాశమల్లే ప్రసారం

విశాలాంధ్ర- ఒంగోలు: జీ తెలుగు లో అక్టోబర్ 8 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు తెలుగు మీడియం ఐస్కూల్ కార్యక్రమం, అక్టోబర్ 9 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటలకు, జాబిల్లి కోసం ఆకాశమల్లె ప్రసారం చేయనున్నట్టు ఆ ఛానెల్ ప్రతినిధి తెలిపారు. తెలుగు మీడియం ఐస్కూల్ షో ఒక వినూత్నమైన కాన్సెప్ట్ రాబోతోంది. ఇందులో ఎనిమిది మంది తెలుగు మెంటర్స్, తెలుగు భాషపై ఏమాత్రం అవగాహనలేని ఎనిమిది మంది విదేశీ పోటీదారులకు తెలుగు భాషను బోధించే కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ అప్పారావు, మహేష్ విట్టా, గోమతి, అరియానా, యష్మీ, ఫైమా, భద్రం, రంగస్థలం మహేష్ వంటి పాపులర్ తెలుగు కమెడియన్లు మెంటర్స్ ఉన్నారన్నారు. ఎనర్జిటిక్ యాంకర్ రవి, పండు బాబాయ్, బాలీవుడ్ బ్యూటీ సన్నీ లియోన్ లాంచ్ ఎపిసోడ్ లో ఉంటారన్నారు. ఆసక్తికర కథాంశంతో అద్భుతమైన నటీనటులతో రానున్న జాబిల్లి కోసం ఆకాశమల్లె సీరియల్ రూపొందిదన్నారు. హార్యంక రాజవంశం యువరాణిగా పుట్టి గూడెం లో పెరిగిన ఓ అమ్మాయి కథతో జాబిల్లి కోసం ఆకాశమల్లె సీరియల్ వస్తుందన్నారు.

ఔట్ స్టాండింగ్ బిజినెస్ ఎంటర్ ప్రెన్యూయర్ అవార్డ్ పొందిన శిద్దా వెంకట సుధీర్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఒంగోలు ఔట్ స్టాండింగ్ బిజినెస్ ఎంటర్ ప్రెన్యూయర్ 2023 అవార్డ్‌ను పారిశ్రామిక వేత్త, టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్‌ను ఎంపిక చేసారు. ఈ మేరకు గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఒంగోలు పాస్ట్ నేషనల్ ప్రెసిడెంట్ నైనాల రామకృష్ణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.ప్రకాష్, జె సి ఐ, ఒంగోలు ప్రెసిడెంట్ పులి రామాంజనేయులు, పాస్ట్ ప్రెసిడెంట్ వి.వి.రమణ జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో కలసి శిద్దా సుధీర్ కుమార్‌కు అవార్డ్‌ను అందచేసి మెమోంటో, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జె.సి.ఐ. ప్రతినిధులు బి.పవన్ కుమార్, సురె ఏడుకొండలు, శివ కోటిరెడ్డి, మాల్యాద్రి నాయుడు, పార్థసారథి, ఎమ్.వి.సుబ్బారావు, శ్రీకాంత్, పువ్వాడ రాజేష్, తిరుపతిరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.